RNI NO : TELTEL/2023/88524

మెదక్ టుడే
దిన పత్రిక

నీతో అవసరం లేకుండా
నిన్ను ఎవడు ఇష్టపడడు.
ఎందుకంటే స్వార్థం
మనిషి జన్మ హక్కు కాబట్టి..

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 218
గురువారం, జూలై 23, 2026, పేజీలు - 4 వెల : 2/-

### ఓటరు జాబితాలో పేరు లేకపోతే

# ప్రభుత్వ పథకాలు కట్



**హైదరాబాద్, జులై 22:** ముఖ్యమంత్రి రేవంత్ కీలక వ్యాఖ్యలు చేసారు. బీజేపీ, బీఆర్ఎస్లు చేసిన తప్పులను ప్రశ్నిస్తు న్నందు కే తనపై కుట్ర చేస్తున్నారని సీఎం వ్యాఖ్యానించారు. నీట్ పరీక్ష పేపర్ లీక్తో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారి ంద న్నారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ప్రశ్నపత్రాలను ఆ పార్టీ నాయకులు అమ్ముకుని.. విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడారని మం డిప డ్డారు.ఓటరు జాబితాలో పేరు లేకపోతే ప్రభుత్వ సంక్షేమ పథకా లు రావని పేర్కొ న్నారు.ప్రతి పేదవాడికి మంచి చేసేందుకు కృషి చేస్తున్నామన్న సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. కొడంగల్ లో పర్యటిస్తున్న రేవంత్ ఢిల్లీ పరిణామాల పైనా స్పందించారు. ధర్మేంద్ర ప్రధా ‾ను అరెస్టు చేసి, పేపర్ లీక్ చేసిన వాళ్లను జైల్లో పెట్టాల్సింది పోయి.. విద్యార్థులపై పాశవిక దాడి జరిపారని ఫైర్ అయ్యారు. బీజేపీ, బీఆర్ఎస్లు చేసిన తప్పులను ప్రశ్నిస్తున్న ందుకే తనపై కుట్ర చేస్తున్నారని సీఎం రేవంత్రెడ్డి ఆరోపించారు. ఆ రెండు పార్టీలు వేరు కావొచ్చు కానీ, వాళ్ల లక్ష్యం మాత్రం ఒక్కటేనని చెప్పారు. కొడంగల్లో నేరుగా ఎదుర్కోలేక తనను దెబ్బతీసే ందుకు కాంగ్రెస్కు ఓట్లు వేసిన వాళ్ల ఓట్లు తొలగి ంచేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపి ంచారు. కొడంగల్ లో దెబ్బతీస్తే రాష్ట్ర స్థాయికి రాలేదు అని ఆలోచిస్తున్నారని చెప్పారు.కాంగ్రెస్ కు ఎక్కువ సంఖ్యలో ఓట్లు వేసే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఓట్లు తొలగిద్దామని చూసు న్నారని ఆరోపి చారు. కొడంగల్లో 78 శాతం మంది సర్? ప్రక్రియలో పాల్గొన్నారని తెలిపారు. మిగిలిన 22 శాతం ఓట్లు నమోదు చేయించాలని అధికా రులకు సూచించారు.ఓటర్ల తో బీఎల్ఏలు ఎస్ఐఆర్ తప్పకుండా నమోదు చేయించాలన్న సీఎం, పథకాలు రావని చెప్పారు.

## లాఠీలు కాంగ్రెస్కు కొత్త కాదు..

### దేశాన్ని దోచుకుంటుంటే చూస్తూ ఊరుకోం

: సీఎం రేవంత్



**వికారాబాద్, జులై 22:** అంబేద్కర్ అందించిన రాజ్యాంగం సాక్షిగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీపై కేంద్ర ప్రభుత్వ, పోలీసుల పాశవిక దాడికి ఖండిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు(బుధవారం) కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో చేపట్టిన ధర్నా కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నీట్ పరీక్ష పేపర్ లీక్తో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ప్రశ్నపత్రాలను ఆ పార్టీ నాయకులు అమ్ముకుని.. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడారని మండిపడ్డారు. ధర్మేంద్ర ప్రధాన్ను అరెస్టు చేసి, పేపర్ లీక్ చేసిన వాళ్లను జైల్లో పెట్టాల్సింది పోయి.. విద్యార్థులపై పాశవిక దాడి జరిపారని ఫైర్ అయ్యారు.ఆడపిల్లలపై దాడి చేశారని.. విద్యార్థుల తలలు పగలగొట్టారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. పదుల సంఖ్యలో విద్యార్థులు కనిపించడంలేదని, వారిని ఎక్కడికైనా తీసుకెళ్లారా? లేక కిడ్నాప్ చేశారో తెలియదన్నారు. విద్యార్థులకు మద్దతుగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ.. ప్రధాని ఇంటి ముందు నిరసన చేపట్టారని తెలిపారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలపడం అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన హక్కు అని చెప్పుకొచ్చారు. పేపర్ లీక్పై పార్లమెంటులో చర్చ జరగకుండా అడ్డుకున్నారని.. రాహుల్ గాంధీపై పాశవిక దాడితో ఆయన రక్తం నేలకు చిందిందన్నారు.

### హైదరాబాద్ ప్రజలకు గుడ్న్యూస్..

## సొంతింటి కల నెరవేరుస్తాం

: మంత్రి పొంగులేటి



**హైదరాబాద్, జులై 22:** నగరంలోని గాంధీభవన్లో ప్రతి వారం ప్రజలతో ముఖాముఖి నిర్వహించడం మంచి పరిణామమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజల సమస్యలు వినేందుకు ఎలాంటి అవకాశం ఉండేది కాదని విమర్శించారు. పేదవాడి ఆత్మగౌరవానికి ప్రతీక అయిన సొంతింటి కలను తమ ప్రభుత్వం నెరవేర్చుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే 7.5 లక్షల ఇళ్లను మంజూరు చేసి ఇచ్చామని పేర్కొన్నారు. హైదరాబాద్ వంటి నగరాల్లో సొంత ఇల్లు అనేది చాలామందికి కలగానే ఉండేదని మంత్రి అన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్రూమ్ ఇళ్ల పేరుతో ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. భూముల ధరలు భారీగా ఉన్న హైదరాబాద్లోనూ ప్రజలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.హైదరాబాద్ ప్రజలు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలి: మంత్రిభాగ్యనగరంలో సొంతింటి కోసం అర్హులైన ప్రజలు మీసేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని మంత్రి పొంగులేటి సూచించారు. గతంలో దరఖాస్తు చేసుకున్న వారు కూడా మరోసారి అప్లై చేసుకోవాలని కోరారు.

### గిగ్ వర్కర్లు, డ్రైవర్లకు

# తెలంగాణ రక్షణ సేన అండ



**హైదరాబాద్, జులై 22:** గిగ్ వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈరోజు(బుధవారం) మీడియాతో మాట్లాడుతూ.. గిగ్ వర్కర్లు, డ్రైవర్లను అగ్రిగేటర్ సంస్థలు మోసం చేస్తున్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని అగ్రిగేటర్ సంస్థలతో మాట్లాడి వాళ్లకు న్యాయం చేయాలని అన్నారు. స్విగ్గీ, జొమాటో, ఓలా, ఉబర్, ర్యాపిడో వంటి సంస్థల్లో పనిచేస్తున్న లక్షలాది గిగ్ వర్కర్లు, డ్రైవర్లు రోజంతా కష్టపడినా వారికి ఒక్క పైసా మిగలటం లేదని తెలిపారు.మూడేళ్లుగా రేట్లు పెంచాలని వాళ్లు అడుగుతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవటం లేదని కవిత విమర్శించారు. ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని అగ్రిగేటర్ సంస్థలతో మాట్లాడాలన్నారు. వాళ్లకు మంచి రేట్లు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. తమ సమస్యలు తీర్చాలంటూ ఈరోజు మధ్యాహ్నం వరకు గిగ్ వర్కర్లు, డ్రైవర్లు బ్రేక్ డౌన్ చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి ఆందోళన చేయాల్సిన పరిస్థితి రాకుండా ప్రభుత్వం ముందే చర్యలు తీసుకోవాల్సిందని అభిప్రాయపడ్డారు. గిగ్ వర్కర్లు, డ్రైవర్లకు తెలంగాణ రక్షణ సేన అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం పేద గిగ్ వర్కర్లు, ఆటో డ్రైవర్ల వైపు ఉండి వాళ్ల సమస్యలు వెంటనే తీర్చాలని కవిత డిమాండ్ చేశారు.

### ఆదిలాబాద్ సీసీఐపై ఆరు కీలక ప్రశ్నలకు సమాధానం చెప్పాలి..

# సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ లేఖ



**ఆదిలాబాద్:** సీసీఐ (సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) పునరుద్ధరణపై కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి స్పష్టం చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. ఆదిలాబాద్ అభివృద్ధికి సీసీఐ పునరుద్ధరణ కీలకమని.. రూ.250 కోట్ల రాష్ట్ర వాటాతో పునరుద్ధరణ సాధ్యమేనని కేటీఆర్ సుదీర్ఘ లేఖలో పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపక పోవడమే జాప్యానికి కారణమన్న కేటీఆర్ సీసీఐ పునరుద్ధరణపై రేవంత్ ఇచ్చిన హామీలను గుర్తు చేశారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో చేసిన ప్రతిపాదనలను ప్రస్తావించారు. ఆదిలాబాద్ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. రెండున్నరేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వ చిత్త శుద్ధి లోపం వల్లే జాప్యం జరిగిందని.. సీసీఐపై ఆరు కీలక ప్రశ్నలకు సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.కేంద్రమంత్రిని కలిసిన కేటీఆర్, సీసీఐ సాధన సమితి..ఇటీవలే సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీసీఐ సాధన సమితి బృందం ఢిల్లీకి వెళ్లి కేంద్ర భారీ పరిశ్రమలు ఉక్కు శాఖ మంత్రి హెచ్డీ కుమారస్వామిని కలిసిందని తెలిసిందే. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. ఆదిలాబాద్ నుంచి మాజీ మంత్రి జోగురామన్న, ఎంపీ వద్దిరాజు రవిచంద్రతోపాటు సీసీఐ సాధాన సమితి సభ్యులను అందరినీ తీసుకొని కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామిని కలిశాం. 1980వ దశకంలో ఏర్పాటు చేయబడ్డ సిమెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా ప్లాంట్ ఒకదశలో ప్రత్యక్షంగా, పరోక్షంగా 6 వేల మందికి ఉద్యోగాలు కల్పించిందని అన్నారు. రాబోయే 100 సంవత్సరాల వరకు మీకు మైన్ స్టోన్ రిజర్వ్లు కూడా మీకు ఉన్నాయి. 4 లక్షల మెట్రిక్ టన్నుల కెపాసిటీతో ఉన్న ఈ ప్లాంట్ను నడిపేందుకు అవకాశాలు సంపూర్ణంగా ఉన్నాయన్నారు.

### నీట్ వ్యవహారంపై ప్రతిపక్షాల

## నిరసనకు మా పూర్తి మద్దతు..

– తమిళనాడు సీఎం విజయ్ పార్టీ



**తమిళనాడు :**ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నివాసం వద్ద కాంగ్రెస్ మంగళవారం మెరుపు ధర్నాకు దిగింది. దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. కాంగ్రెస్ ఎంపీలు, ముఖ్య నేతలు మోదీ నివాసం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దాదాపు 3 గంటలకు పైగా ధర్నాను పోలీసులు భగ్నం చేసి, రాహుల్ గాంధీ సహా అందర్నీ అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ అంశంపై తమిళనాడు అధికార పార్టీ స్పందించింది. పోలీసుల చర్యను తీవ్రంగా ఖండించింది.నీట్ వ్యవహారంపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆందోళనకు సీఎం విజయ్ మద్దతునీట్ ప్రశ్నాపత్రం లీకేజ్ అంశంపై దేశ రాజధాని ఢిల్లీలో ప్రతిపక్షాలు చేపట్టిన ఆందోళనకు టీవీకే పార్టీ బుధవారం మద్దతు ప్రకటించింది.

# షర్మిలకు జగన్ షాక్

### వైసీపీలో చేరిపోయిన కాంగ్రెస్ నేతలు..!



తాడేపల్లిలోని వైయస్సా ర్సీపీ కేంద్ర కార్యాలయంలో వైయస్

**అమరావతి:**ఏపీలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న పీసీసీ ఛీఫ్ వైఎస్ షర్మిల ఇవాళ ఎదురుదెబ్బ తగిలింది. ప్రకాశం జిల్లాకు చెందిన పలువురు పార్టీ సీనియర్ నాయకులు ఇవాళ కాంగ్రెస్ కు గుడ్ బై చెప్పేశారు. వీరంతా మాజీ సీఎం వైఎస్ జగన్ సమక్షంలో వైఎస్సార్సీపీ చేరిపోయారు. దీంతో వారిని జగన్ ఆప్యాయంగా వైఎస్సార్సీపీలోకి ఆహ్వానించారు. వీరిలో గత ఎన్నికల్లో పోటీ చేసిన వారు కూడా ఉన్నారు.ప్రకాశం జిల్లా ఒంగోలుకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొందరు ఇవాళ వైఎస్సార్సీపీలో చేరారు. ఒంగోలు నగర కాంగ్రెస్ అధ్యక్షురాలు టి.నాగలక్ష్మి, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ సీనియర్ నాయకుడు డి.సతీష్బాబు జగన్ సమక్షంలో వైఎస్సార్సీపీలో చేరారు. ఈ సందర్భంగా వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన జగన్ భవిష్యత్తులో సమర్థంగా పనిచేయాలని వారికి సూచించారు.అనంతరం వైయస్ జగన్ నాయకత్వం, ఆయన సిద్ధాంతాలు, లక్ష్యాలు, ప్రజల పట్ల నిబద్ధతతో కూడిన రాజకీయ జీవితం తమను ఎంతగానో ఆకర్షిం చాయని వైసీపీలో చేరిన కాంగ్రెస్ మాజీ నాయకులు నాగలక్ష్మి, సతీష్బాబు వెల్లడించారు. ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతున్న వైయస్సార్సీపీలో చేరడం సంతోషంగా ఉందని, పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తామని వారు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో టి.నాగలక్ష్మి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఒంగోలు అసెంబ్లీ చేశారు.

# ఇరాన్ యుద్ధం..

### అమెరికా ఇప్పటివరకు ఎంత ఖర్చు పెట్టిందో తెలుసా..



**అమెరికా:** ఫిబ్రవరి చివర్లో మొదలైన ఇరాన్ యుద్ధం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. దాదాపు నాలుగు నెలల నుంచి కొనసాగుతున్న ఈ యుద్ధం అమెరికాపై తీవ్ర ఆర్థిక ప్రభావం చూపుతోంది. ఇరాన్తో కొనసాగుతున్న యుద్ధానికి ఇప్పటివరకు 37.5 బిలియన్ డాలర్లు (సుమారు రూ.3.6 లక్షల కోట్లు) ఖర్చు చేసినట్లు అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ వెల్లడించారు అమెరికా సెనెట్ అప్రోప్రియేషన్స్ కమిటీ సమావేశంలో ఈ విషయాన్ని హెగ్సెత్ వెల్లడించారు. అలాగే ప్రస్తుతం కొనసాగుతున్న సైనిక చర్యలకు అదనపు నిధులు అత్యవసరమని పేర్కొన్నారు. రిపబ్లికన్ పార్టీ మద్దతుతో అమెరికా ప్రభుత్వం 67 బిలియన్ డాలర్ల అదనపు నిధుల ప్యాకేజీకి ఆమోదం కోరుతోంది. ఇందులో రక్షణ శాఖకు భారీగా నిధులు కేటాయించారు. అలాగే ఇతర జాతీయ ప్రాధాన్యతా అంశాలకు కూడా నిధులు ప్రతిపాదించారు. ఈ నిధులు యుద్ధ సామర్థ్యాన్ని వివరించారు.

# జర్నలిస్టుల సమస్యలపై 27న "ఛలో పార్లమెంట్"

**- జంతర్ మంతర్ వద్ద ఒక రోజు ధర్నా**

**- పోస్టర్ ఆవిష్కరించిన టీడబ్ల్యూజేఎఫ్**




**హైదరాబాద్,జూలై,22, మెదక్ టుడే న్యూస్:(స్టేట్ బ్యూరో)**
కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన జర్నలిస్టుల సమస్యల పై ఈ నెల 27వ తేదీన "ఛలో పార్లమెంట్" కార్యక్రమం చేపడుతున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు వెల్లడించారు. బుధవారం హైదరాబాద్ హైదర్ గూడలోని న్యూస్ సర్వీస్ సిండికేట్(ఎన్ ఎస్ ఎస్) లో జరిగిన మీడియా సమావేశంలో ఫెడరేషన్ అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ లు ఛలో పార్ల మెంట్ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు. మాట్లాడుతూ, పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరుతున్న ందున దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి, పార్లమెంట్ సభ్యుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించాలని కోరుతూ ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పరిధిలో పరిష్కరించాల్సిన జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్ ల పునరుద్ధరణ, జర్నలిస్టుల రక్షణకు పార్లమెంట్ లో ప్రత్యేక చట్టం చేయడం, రిటైర్డ్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం, జాతీయ మీడియా కమీషన్ ఏర్పాటు, ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియాకు చట్టబద్దత వంటి డిమాండ్ల ను వెంటనే పరిష్కరించాలని కోరారు.ఈ డిమాండ్ల సాధనకై 27న ఢిల్లీలోని పార్లమెంట్ (జంతర్ మంతర్) వద్ద ఒక రోజు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు.దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు రైలు ప్రయాణ చార్జీల్లో 50 శాతం రాయితీ కల్పిస్తూ దాదాపు పదిహేనేళ్ళ పాటు కొనసాగిన రైల్వే రాయితీని కేంద్ర ప్రభుత్వం కోవిడ్ సందర్భంగా నిలిపివేసిందని, ఈ సదుపాయాన్ని తిరిగి పునరుద్ధరించకపో వడంతో దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఇబ్బందులకు గురవుతు న్నారని అన్నారు. జర్నలిస్టుల రైల్వే రాయితీ పాసులను పునరు ద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా మీడియా రంగం విస్తరించిన నేపథ్యంలో వివిధ సమస్యలను పరిష్కరించేందుకు ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో "నేషనల్ మీడియా కమీషన్" ఏర్పాటు చేయాలని వారు కోరారు. అదేవిధంగా వివిధ రాష్ట్రాలలో అనేకమంది రిటైర్డ్, సీనియర్ జర్నలిస్టులకు ఎటువంటి ఆదాయ వనరులు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయయని, కొన్ని రాష్ట్రాలలో రిటైర్డ్ జర్నలిస్టులకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ స్కీం అమలు చేస్తున్నప్పటికి జాతీయ స్థాయిలో పెన్షన్ స్కీం లేకపోవడం వల్ల మిగతా రాష్ట్రాలలో ఈ స్కీం అమలుకావడంలేదని,అందుకే దేశవ్యాప్తంగా ఒకే పెన్షన్ విధానం ఉండేలా "జాతీయ పెన్షన్ పథకం" అమలు చేయాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అనేక రాష్ట్రాలలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, హత్యలు, అక్రమ కేసులు వంటి వాటిని అరికట్టేందుకు పార్లమెంట్ లో "జర్నలిస్టుల రక్షణ చట్టం" తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియాలకు పూర్తి స్థాయిలో చట్టబద్దత కల్పించాలని అన్నారు. అదేవిధంగా పాత్రికేయ సంఘాలకు,జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలకు ప్రభుత్వ భూముల కేటాయింపును నిరాకరిస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును సమీక్షించి, దేశవ్యాప్తంగా పాత్రికేయులకు ఇళ్ళస్థలాలు కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ డిమాండ్ల సాధనకై 27న జరిగే "ఛలో పార్లమెంట్" కార్యక్రమంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి జర్నలిస్టులు, టీడబ్ల్యూజేఎఫ్ బాధ్యులు పాల్గొంటారని, అదేవిధంగా ఢిల్లీ, యూపీ తదితర రాష్ట్రాలకు చెందిన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) నాయకులు కూడా ధర్నాలో పాల్గొంటారని తెలిపారు. ధర్నా అనంతరం పలువురు కేంద్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులను కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.మీడియా సమావేశంలో ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుంచం శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె. పాండురంగారవు, పి. అశోక్ కుమార్ గౌడ్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్, రంగారెడ్డి జిల్లా కో-కన్వీనర్ నంబి పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# వనమహోత్సవంలో భాగంగా కొంగోడులో 200 మొక్కలు నాటిన ఎంపీడీవో రఫీకున్నిసా





**కొల్చారం, జూలై 22, 2026 ( మెదక్ న్యూస్):**
గత రెండు రోజులుగా మెదక్ జిల్లా కొల్చారం మండలంలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో మండల ఎంపీడీవో రఫీకున్నిసా వనమహోత్సవ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. బుధవారం మండల పరిధిలోని కొంగోడు గ్రామంలో సర్పంచ్ దుబ్బగల స్వామితో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎంపీడీవో రఫీకున్నిసా మాట్లాడుతూ, వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా కొంగోడు గ్రామంలో 200 మొక్కలు నాటినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. మొక్కల పెంపకంతో వాతావరణ సమతుల్యత కాపాడబడటమే కాకుండా, సమృద్ధిగా వర్షాలు కురిసే అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా పర్యాటక అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలి

**----జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**







**మెదక్,జూలై,22,మెదక్ టుడే న్యూస్(ప్రతినిధి)**
మెదక్ జిల్లా పర్యాటక అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులనుఆదేశిం చారు.బుధవారం కలెక్టర్లోని కలెక్టర్ ఛాంబర్ లో గత ఐదు రోజుల నుంచి పర్యాటక శాఖ ఆధ్వర్యంలో పర్యటించిన పర్యాటక కన్సల్టెంట్ శవంతి గుప్త, భువన్, జిల్లా పర్యాటకశాఖ అధికారి రమేష్,ఈ డి యం సందీప్ తదితరులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.గత ఐదు రోజులుగా మెదక్ జిల్లా వ్యాప్తంగా నర్సాపూర్ అర్బన్ పార్క్, మెదక్ ఖిల్లా, మెట్ల బావి, బార కమాన్, పోచారం, వేల్పుగొండ తుంబురేశ్వర ఆలయం, చందంపేట,పాపన్నపేట కోటలు, కోముటూరు మజీద్,లను పరిశీలించి, వారి అనుభవాలను పర్యాటకశాఖ కన్సల్టెంట్ శవంతి గుప్త,భవన్ లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ , జిల్లా అధికారులకు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో ఉన్న పర్యాటక ప్రాంతాలనువారసత్వ, ఆధ్యాత్మిక, పర్యావరణ, ప్రదేశాలుగా విభజించి జిల్లా పర్యాటక అభివృద్ధి కోసం సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వానికి. నివేదించాలన్నారు. నివేదికలు సిద్ధం చేయాలని, అధికారులను ఆదేశించారు.జిల్లాలో అందరి సహకారంతో టూరిస్ట్ హబ్ గాతీర్చిదిద్దాలన్నారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులపై లాఠీచార్జ్ దారుణం.

**●ప్రశ్నించే గొంతుకలను అణచొద్దు.**

**●నీట్ లీకేజీపై పార్లమెంట్‌లో చర్చ జరపాలి.**

**●కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి.**

**●మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి.**



**మెదక్,జూలై,22,మెదక్ టుడే న్యూస్:(ప్రతినిధి)**
ఢిల్లీలో తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా నిరసన చేపట్టిన విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి అన్నారు. ఈ ఘటనను తాను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడికి భారత రాజ్యాంగం కల్పించిందని, ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతుకలను అణచివేయడం సమంజసం కాదన్నారు. ప్రభుత్వం ప్రజల సమస్యలను వినాలే తప్ప, బలప్రయోగంతో నిరసనలను అణచివేయకూడదని సూచించారు.నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని, పార్లమెంట్‌లో విద్యార్థుల సమస్యలు, నీట్ పేపర్ లీకేజీపై సమగ్ర చర్చ నిర్వహించాలని కోరారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఢిల్లీలో విద్యార్థుల ఆందోళన సందర్భంగా జరిగిన ఘటనలపై స్వతంత్ర న్యాయ విచారణ జరిపించాలని, నీట్ పేపర్ లీకేజీ కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు తగిన పరిహారం అందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. దేశవ్యాప్తంగా పారదర్శక పరీక్షా విధానాన్ని అమలు చేసి విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని పద్మా దేవేందర్‌రెడ్డి కోరారు.

# బాలలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు

**- ఆపరేషన్ ముస్కాన్‌లో 78 మంది చిన్నారుల రక్షణ**

**- జిల్లాలో 50 కేసుల నమోదు**

**-ఆపరేషన్ ముస్కాన్ బృందాల సమస్యలు, సవాళ్లను అడిగి తెలుసుకున్న ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్**




**మెదక్,జూలై,22,మెదక్ టుడే న్యూస్(ప్రతినిధి)**
నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని, వారి బాల్యాన్ని పనులకు కాకుండా విద్యకు అంకితం చేయాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ అన్నారు. బాలల చేతుల్లో పనిముట్లు కాకుండా పుస్తకాలు ఉండేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. బాల కార్మిక వ్యవస్థ వల్ల దేశ భవిష్యత్తు అంధకారంగా మారే ప్రమాదం ఉందని, ప్రపంచంలో అత్యధిక యువ జనాభా కలిగిన దేశాల్లో భారత్ ముందంజలో ఉందని, ఈ యువతే దేశ భవిష్యత్తుకు బలమని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జూలై 1 నుంచి నిర్వహిస్తున్న ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని హోటళ్లు, ఇటుక బట్టీలు, నిర్మాణ ప్రాంతాలు, దుకాణాలు, వ్యాపార సముదాయాల్లో పనిచేస్తున్న బాల కార్మికులను గుర్తించి వెంటనే రక్షించాలని అధికారులను ఆదేశించారు.రక్షించిన చిన్నారులను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సీడబ్ల్యూసీ) ముందు హాజరుపరిచి, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించి అప్పగించాలని సూచించారు. అవసరమైన సందర్భాల్లో సంరక్షణ గృహాలకు తరలించాలని తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్ ప్రారంభమైన 20 రోజుల్లో జిల్లాలో 78 మంది చిన్నారులను రక్షించినట్లు ఎస్పీ తెలిపారు.రక్షించిన చిన్నారులను సీడబ్ల్యూసీ ముందు హాజరుపరిచి, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించిన అనంతరం అప్పగించినట్లు పేర్కొన్నారు.బాల కార్మిక వ్యవస్థకు సంబంధించి జిల్లావ్యాప్తంగా 50 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. బాల కార్మికులను పనిలో పెట్టుకునే యజమానులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆపరేషన్ ముస్కాన్ బృందాలు విధులు నిర్వహించే సమయంలో ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లను ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించడం, బాల కార్మికులను గుర్తించడం, రక్షణ చర్యలు చేపట్టే సమయంలో ఎదురవుతున్న ఇబ్బందులను బృంద సభ్యులను అడిగి తెలుసుకున్నారు. విధుల్లో ఉన్న సమయంలో ఎలాంటి సమస్యలు లేదా ఇబ్బందులు ఎదురైనా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, అవసరమైన సహకారం అందిస్తామని ఎస్పీ సూచించారు.బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ పిలుపునిచ్చారు. బాలల భవిష్యత్తును కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, బాలలతో పనులు చేయించే యజమానులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రజలు కూడా పోలీసు శాఖకు సహకరించాలని కోరారు.సమన్వయ సమావేశంలో మెదక్ డియస్పి ప్రసన్న కుమార్, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ జార్జ్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సతేంద్ర ప్రసాద్, విద్యా, వైద్య శాఖల అధికారులు, ఎన్జీవో ప్రతినిధులు, రెండు డివిజన్లకు చెందిన ఆపరేషన్ ముస్కాన్ బృందాల సభ్యులు పాల్గొన్నారు.

# పటాన్‌చెరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన రవీందర్: సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు శాపురం నరసింహారెడ్డి



**పటాన్‌చెరు, జూలై 22:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
పటాన్‌చెరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రవీందర్‌ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శాపురం నరసింహారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ రవీందర్‌ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.అనంతరం వారు మాట్లా డుతూ. పటాన్‌చెరు ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతని స్తూ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ న్యాయబద్ధమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ, ప్రజల విశ్వాసాన్ని చూరగొనేలా సమర్థవంతంగా విధులు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై కేజీ వీల్స్ రాజ్యం..! ప్రజల ప్రాణాలు గాల్లో.. అధికారులు నిద్రలో..!

**- పాపన్నపేట మండలంలో నిబంధనలకు తూట్లు.. రోడ్లను చీల్చేస్తున్న కేజీ వీల్స్**



**పాపన్నపేట,జూలై,22, (మెదక్ టుడే న్యూస్)**
పాపన్నపేట మండలంలోని గ్రామీణ రహదారులపై ట్రాక్టర్లకు అమర్చిన కేజీ వీల్స్ (ఇనుప చక్రాలు) యథేచ్ఛగా తిరుగుతుండటంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. వ్యవసాయ పనుల కోసం పొలాల్లో మాత్రమే వినియోగించాల్సిన ఈ ఇనుప చక్రాలతో ట్రాక్టర్లు రహదారులపై నిర్భయంగా సంచరిస్తుండటంతో రోడ్లు వేగంగా దెబ్బతింటున్నాయి.ఇప్పటికే వర్షాలతో గుంతలమయంగా మారిన రహదారులు, కేజీ వీల్స్ సంచారంతో మరింత అధ్వానంగా మారుతున్నాయి. దీంతో ద్విచక్ర వాహనదారులు, పాదచారులు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు నిత్యం ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నారు.చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారితీసే పరిస్థితి నెలకొంది. స్థానికుల కథనం ప్రకారం, మండలంలోని పలు గ్రామాల్లో ఈ కేజీ వీల్స్‌తో ట్రాక్టర్లు బహిరంగంగానే రోడ్లపై తిరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నా యి. రహదారులను కాపాడాల్సిన యంత్రాంగం చూస్తూ ఊరుకుంటోందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రజల ప్రాణ భద్రత కంటే నిర్లక్ష్యమే ముఖ్యమా? అంటూ స్థానికులు ప్రశ్నిస్తు న్నారు. వెంటనే రోడ్లపై కేజీ వీల్స్‌తో ట్రాక్టర్ల సంచారాన్ని నిషేధించి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ, ఆర్‌డబీ శాఖ, పోలీసు అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

## పొడిచన్‌పల్లి సర్పంచ్ వెంకయ్యను పరామర్శించిన కంఠరెడ్డి. తిరుపతి రెడ్డి



**మెదక్ టుడే న్యూస్ జూలై 22 మెదక్ ప్రతినిధి (పి. దుర్గేష్ గౌడ్ )**
పాపన్నపేట మండలం పొడిచన్‌పల్లి గ్రామ సర్పంచ్ వెంకయ్య తండ్రి ఎర్ర కిష్టయ్య విద్యుదాఘాతంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా నాయకులు కంఠరెడ్డి. తిరుపతిరెడ్డి గురువారం వారి నివాసానికి వెళ్లి వెంకయ్యతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎర్ర కిష్టయ్య మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు.వీరి వెంట పాపన్నపేట్ మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి,ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాలగౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు పచ్చ పాపయ్య,మెదక్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కసిరెడ్డి మాణిక్యరెడ్డి, మహీంద్రా అండ్ మహీంద్రా మాజీ చైర్మన్ మదన్‌మోహన్‌రావు, నాయకులు అర్క దేవయ్య, వినయ్, బంటు గోపాల్, పొట్టి.దుర్గయ్య, దేవరెడ్డి శివలింగం గౌడ్, ప్రశాంత్, శివకుమార్,రవి,కృష్ణ,నవీన్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మార్పీఎస్ నేత కొలుపుల రామస్వామికి ఘనంగా జన్మదిన సన్మానం

**- ముఖ్య అతిథిగా హాజరైన కెనరా బ్యాంక్ ఎస్‌సి/ఎస్‌టి ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ రాపోల్ ఆనంద్ కుమార్**



**చేగుంట జూన్ 22 మెదక్ టుడే న్యూస్**
చేగుంట మండలం రుక్మాపూర్ ఉప సర్పంచ్ కొలుపుల రామస్వామి జన్మదిన వేడుకలు గత 30 సంవత్సరాలుగా బడుగు, బలహీన, బహుజన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న సామాజిక ఉద్యమకారుడు, 'దళిత రత్న' అవార్డు గ్రహీత, రుక్మాపూర్ గ్రామ ఉపసర్పంచ్, ఎమ్మార్పీఎస్ చేగుంట మండల అధ్యక్షులు కొలుపుల రామస్వామి జన్మదినోత్సవాన్ని చేగుంటలో ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆల్ ఇండియా కెనరా బ్యాంక్ ఎస్‌సి/ఎస్‌టి ఎంప్లాయిస్ బహుజన వెల్ఫేర్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్, 'దళిత రత్న' శ్రీ రాపోల్ ఆనంద్ కుమార్హాజరై, కొలుపుల రామస్వామి శాలువాతో ఘనంగా సన్మానించారు.
ఈ సందర్భంగా రాపోల్ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ, కొలుపుల రామస్వామి మీరు ఎల్లప్పుడూఆయురారోగ్యాలతో, ఆనందంగా, సుఖసంతోషాలతో జీవించాలని కోరుకుంటున్నాను. మీరు చేపట్టే ప్రతి సామాజిక కార్యక్రమం విజయవంతం కావాలని, మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ సమాజ సేవలో మరింత గొప్ప పేరు ప్రఖ్యాతులు సంపాదించాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. మీకు జన్మదిన శుభాకాంక్షలు అని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ చేగుంట మండల నాయకులు పేదింటి స్వామి మాదిగ, కోన్మండ శంకర్ మాదిగ, ఖాజిపూర్ వెంకన్న మాదిగ, నిల రాములు మాదిగ, సుంచు బాబు మాదిగ, బోనాల ఇసాక్ మాదిగ, పేదింటి బాబు మాదిగ, గుని శ్రీనివాస్ మాదిగ, బొల్లారం దాసు మాదిగ, చింతకింది స్వామి మాదిగ, నరేష్, బొల్లారపు నాగరాజు తదితరులు పాల్గొని రామస్వామి కి శుభాకాంక్షలు తెలిపారు.


## భూ సమస్యలకు పరిష్కారం




**పాపన్నపేట,జూలై,22, (మెదక్ టుడే న్యూస్)** భూ భారతి రీసర్వే తో భూ సమస్యలను పరిష్కరించవచ్చని జిల్లా సర్వేయర్ కిషన్,స్థానిక తహశీల్దార్ సతీష్ కుమార్ పేర్కొన్నారు.బుధవారం ముద్దాపూర్ గ్రామంలో భూ భారతి భూముల రీసర్వే అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. భూమి సంబంధిత విషయాలను రైతులకు గ్రామ ప్రజలకు చెప్పారు. ఈకార్యక్రమంలో మండల సర్వేయర్ యాదగిరి,రెవెన్యూ సిబ్బంది,గ్రామ సర్పంచ్ పిట్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అమీన్ పూర్‌లో రూ. 16.53 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన: మంత్రి వివేక్ వెంకటస్వామి





**అమీన్ పూర్, జూలై 22:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయనున్నట్లు రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే అమీన్ పూర్ జిహెచ్ఎంసి ని సర్వతోముఖాభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఆయన తెలిపారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అమీన్ పూర్ సర్కిల్-47 లో రూ. 16 కోట్ల 53 లక్షల అంచనా వ్యయంతో పలు అభివృద్ధి పనులకు మంత్రి వివేక్ వెంకటస్వామి శంకుస్థాపన చేశారు.అనంతరం జిహెచ్ఎంసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి వివేక్ మాట్లాడుతూ.. అమీన్ పూర్ జిహెచ్ఎంసి లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు త్వరలోనే మరిన్ని నిధులు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా రెండు లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని తెలిపారు. అంతేకాకుండా, మున్సిపాలిటీల్లో పేదలకు ఇందిరమ్మ అపార్ట్‌మెంట్ల ద్వారా ఇళ్లు నిర్మించి ఇచ్చే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా తీసుకుంటుందని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, శేర్లింగంపల్లి జోనల్ కమిషనర్ అమిత్ నారాయణ్, డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, మహిళా కమిషనర్ నెంబర్ శశికళ యాదవ రెడ్డి, పటాన్ రువు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్, అమీన్ పూర్ పట్టణ అధ్య క్షుడు శశిధర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్స్,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్స్, కాలనీవాసులు, పాల్గొన్నారు.

## నార్సింగి--పెద్ద శంకరంపేట రహదారి అధ్వానంగా..వర్షం వస్తే ప్రజలకు నరకయాతన"

**రహదారి దుస్థితి..వర్షం వస్తే ప్రయాణం నరకప్రాయం**

**పాపన్నపేట,జూలై,22, (మెదక్ టుడే న్యూస్)**
మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలోని నార్సింగి--పెద్ద శంకరంపేట ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతింది. రహదారిపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వర్షం పడినప్పుడు ఆ గుంతల్లో నీరు నిలిచి రహదారి మొత్తం బురదమయంగా మారుతోంది. దీంతో వాహనదారులు రహదారిపై ప్రయాణించడానికి భయపడుతున్నారు.ఈ రహదారిపై ప్రతిరోజూ నార్సింగి, పెద్ద శంకరంపేటతో పాటు పరిసర గ్రామాల ప్రజలు, విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, వ్యాపారులు ప్రయాణిస్తుంటారు. అయితే గుంతలు ఎక్కువగా ఉండటంతో ద్విచక్ర వాహనదారులు తరచూ జారిపడుతున్నారు. గుంతల్లో నీరు నిలవడంతో అవి కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు.వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. చిన్నపాటి వర్షానికే రహదారి మొత్తం చిత్తడిగా మారి వాహనాలు ఇరుక్కుపోతున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రులకు వెళ్లే రోగులు, గర్భిణులు, వృద్ధులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.స్థానికులు పలుమార్లు అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లినా ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం లభించలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





తక్షణమే మరమ్మతులు చేపట్టాలి,ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి నార్సింగి--పెద్ద శంకరంపేట రహదారికి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. గుంతలను పూడ్చి, రహదారిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి ప్రజలకు సురక్షితమైన ప్రయాణ సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## రాహుల్ గాంధీ అరెస్ట్ అప్రజాస్వామికం: పటాన్‌చెరులో కాంగ్రెస్ శ్రేణుల తీవ్ర నిరసన

**-గుట్ట కమాన్ వద్ద రోడ్డుపై బైఠాయించిన కాటా శ్రీనివాస్ గౌడ్, శశిధర్ రెడ్డి**
**- కార్యకర్తలు ఎవరూ టెన్షన్ పడొద్దు, భయపడే ప్రసక్తే లేదు: కాటా శ్రీనివాస్ గౌడ్ ధైర్యం**






**అమీన్ పూర్, జూలై 22:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
ఢిల్లీలో విద్యార్థులపై పోలీసుల దాడులను నిరసిస్తూ, ప్రధాని నివాసాన్ని ముట్టడించే కార్యక్రమానికి వెళ్లిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తూ సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం బీరంగూడలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్రిక్తత వాతావరణంలో నిరసన చేపట్టారు.బీరంగూడ డివిజన్ పరిధిలోని గుట్ట కమాన్ వద్ద అమీన్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో... పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ ప్రత్యక్షంగా పాల్గొని, రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ శ్రేణులు హోరాహోరీగా నినాదాలు చేశాయి.ఎవరూ టెన్షన్ పడకండి - కాటా శ్రీనివాస్ గౌడ్:ఈ ఆందోళన సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి పటాన్‌చెరు కాంగ్రెస్ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ గట్టిగా మాట్లాడుతూ, అక్రమ అరెస్టులకు, బెదిరింపులకు ఎవరూ టెన్షన్ పడాల్సిన అవసరం లేదని భరోసానిచ్చారు. కార్యకర్తలు ఒక్కరు కూడా వెనకడుగు వేయకుండా పోరాడాలని పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ గొంతును నొక్కాలని చూస్తే దేశవ్యాప్తంగా యువత, కాంగ్రెస్ సైనికులు తీవ్రంగా తిరగబడతారని, మోదీ నియంతృత్వ పాలనకు కాలం చెల్లిందని హెచ్చరించారు.
ప్రజాస్వామ్య హక్కుల అణచివేత:రాహుల్ గాంధీ అరెస్ట్ ముమ్మాటికీ ప్రజాస్వామ్య విరుద్ధ చర్య అని నాయకులు మండిపడ్డారు. దేశంలో ప్రతిపక్షాల గొంతును నొక్కుతూ, ప్రజాస్వామ్య హక్కులను అణచివేసే కుట్రలను కాంగ్రెస్ పార్టీ సహించేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను భర్త్ రఫ్ చేయాలి




**హనుమకొండ, విశాలజ్యోతి:** బిజెపి పాలనపై నిరసిస్తూ ప్రజాస్వామ్యయుతంగా ధర్నా చేస్తున్న దేశ విద్యార్థుల మీద ఢిల్లీ పోలీసుల దాడిని ఖండిస్తూ హన్మకొండలో అదాలత్ సెంటర్ అమరవీరుల స్తూపం వద్ద బుధవారం న్యాయవాదులు నిరసన చేసారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు బైరపాక జయాకర్, పులిసత్యనారాయణ, సాయిని నరేందర్, గంధం శివ, డాక్టర్ జిలుకర శ్రీనివాస్, వలీ ఉల్లా కాద్రీ మాట్లాడారు.మాజీ బార్ కౌన్సిల్ సభ్యులు బైరపాక జయాకర్ మాట్లాడుతూ విద్యార్థులు శాంతియుత నిరసన చేస్తే మోడీ ప్రభుత్వం పోలీసులతో విచక్షణారహితంగా దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు. నీట్ పేపర్ లేకేజికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సీనియర్ న్యాయవాది పులి సత్యనారాయణ మాట్లాడుతూ గత నెల రోజులుగా పోరాడుతున్న విద్యార్థులను తీవ్రవాదులుగా, దేశ ద్రోహులుగా ముద్రవేసి దారుణంగా దాడులు చేయడం సహించరాని నేరమని అన్నారు. దేశంలోని న్యాయవాదులంతా విద్యార్థులకు మద్దతుగా వుండాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ రాజీనామా చేయాలని, విద్యాశాఖ మంత్రిని భర్తరఫ్ చేయాలని గంధం శివ డిమాండ్ చేశారు. ఈ నిరసనలో పాల్గొన్న ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిని నరేందర్ మాట్లాడుతూ నిరాహార దీక్ష చేస్తున్న వాంగ్ చుక్, నిరసన చేస్తున్న విద్యార్థులతో బేషరతుగా నరేంద్ర మోడీ, అమితాషాలు చర్చలు జరపాలని, పరీక్ష పత్రాల లీకుకు బాధ్యత వహించి ప్రభుత్వం దిగిపోవాలని డిమాండ్ చేశారు. మెడికల్ ప్రవేశాల కోసం నిర్వహించే నీట్ ను రద్దు చేసి రాష్ట్ర ప్రభుత్వాలకే మెడికల్ సీట్ల భర్తీ హక్కులు ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వాలపై కేంద్ర పెత్తనం వల్లనే పేపర్లు లేకులు అయి విద్యార్థుల భవిష్యత్తుతో చలగాటం ఆడుతున్నారని అన్నారు. పేపర్ లీక్ కు బాధ్యతగా కేంద్ర విద్యా శాఖ మంత్రి, రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమాన్ని వి సి కె పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, న్యాయవాది డాక్టర్ జిలుకర శ్రీనివాస్ సమన్వయం చేయగా, న్యాయవాదులు వలీ ఉల్లా ఖాద్రీ, కూనూరు రంజిత్ గౌడ్, ఇజ్జగిరి సురేష్, పెండ్యాల అనిల్ కుమార్, సన్నీ, గోదా బిక్షపతి, ఎగ్గడి సుందర్ రామ్, సాయి పవన్, బి ఎస్ పాణి, రాజబాపు, యోగీ రావణ్, బరుపటి వినయ్ కుమార్, డాక్టర్ కొంగ వీరాస్వామి, కుమార్, యుగేందర్, అక్షయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రుద్రారం శ్రీ గణేష్ దేవస్థానంలో టెండర్లు ఖరారు: ఈవో లావణ్య వెల్లడి

**పటాన్ చెరు, జులై 22:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
స్థానిక శ్రీ గణేష్ దేవస్థానంలో రాబోయే పండుగ పర్వదినాలను పురస్కరించుకుని ఆలయ అభివృద్ధి మరియు అలంకరణ పనుల కోసం నిర్వహించిన సీల్డ్ కం బహిరంగ టెండర్లు ప్రశాంతంగా ముగిశాయి. ఆలయ ఈవో లావణ్య ఆధ్వర్యంలో ఈ టెండర్ల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించారు. ఈ టెండర్లలో వివిధ సేవల కోసం దక్కించుకున్న వారి వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: 1) పూల అలంకరణ: కౌలంపేట నివాసి పి. రాజు దక్కించుకున్నారు. 2) రంగులు మరియు సున్నములు వేయుట: అశోక్ నగర్ నివాసి హెచ్. సిద్ధిరాంరెడ్డి సొంతం చేసుకున్నారు. 3) విద్యుత్ దీపాలంకరణ: తగినన్ని షెడ్యూల్స్ రాకపోవడంతో, ఈ విభాగానికి సంబంధించిన టెండర్‌ను త్వరలోనే తిరిగి నిర్వహిస్తామని ఈవో లావణ్య తెలిపారు. ఈ



కార్యక్రమంలో ఆలయ చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి, ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు, సిబ్బంది మరియు భక్తులు



పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దేశంలో నియంత పాలన



**భద్రాద్రి కొత్తగూడెం** ప్రధాని మోదీ నివాసం వద్ద నిరసన తెలిపిన కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీల అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని, హైదరాబాద్ లో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తోపాటు ఇతర క్యాబినెట్ మంత్రులను అరెస్టు చేయడం అన్యాయం అని డిసిసి ప్రసిడెంట్ తోట దేవి ప్రసన్న, రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి అన్నారు. కాంగ్రెస్ నేతల అక్రమ అరెస్టులను నిరసిస్తూ బుధవారం కొత్తగూడెం పట్టణం బస్టాండ్ కూడలిలోని అమరవీరుల స్థూపం వద్ద కాంగ్రెస్ నేతలు నల్ల కండువాలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగానాయకులు మాట్లాడారు. ప్రతిపక్ష పార్టీ నేతలను కర్కశంగా అదుపులకి తీసుకోవడం ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగన్ని తీవ్రంగా అవమానించడమే అన్నారు. నీట్ పరీక్ష పత్రాల లీకేజీతో దేశంలోని కోట్లాది మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనమైందని ఆవేదన వ్యక్తంచేశారు. అక్రమాలపై ప్రశ్నిస్తూ ఆందోళనకు దిగిన విద్యార్థులు, యువత పట్ల పోలీసులు విచక్షణా రహితంగాలాఠీఛార్జ్ చేయడం అత్యంత దుర్మార్గం అన్నారు. మోదీ హయాంలో దేశంలో అరాచక పాలన కొనసాగుతోందన్నారు. కేంద్రమంత్రి విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగాసితారాములు, కాంగ్రెస్ రాష్ట్ర ప్రముఖ నాయకులు కోనేరు సత్యనారాయణ, కొత్వాల శ్రీనివాస్ రావు, మండే వీర హనుమంతరావు, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, జిలా కమిటీ కార్యవర్గ సభ్యులు వై.శ్రీనివాస్ రెడ్డి, పెద్దబాబు, కోడుమూరి శ్రీనివాస్ రావు, జానీ పాషా, లోశెట్టి నాగార్జున, రాజేంద్ర ప్రసాద్, హనుమంతరావు, మాజీ జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్ర శేఖర్, పరమేష్ యాదవ్, భువన సుందర్ రెడ్డి, జేమ్స్ సునీల్, చింతలపూడి శేఖర్, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నీట్ లీకేజీకి కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ బాధ్యత వహించాలి:

**- కాంగ్రెస్‌రాహుల్ గాంధీ అరెస్ట్‌ను ఖండిస్తూ చేగుంటలో మోదీ దిష్టిబొమ్మ దహనం.**



**చేగుంట జూలై 22 మెదక్ టుడే న్యూస్**
చేగుంట మండల కేంద్రంలో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు, నీట్ ప్రశ్న పత్రం లీక్ ఘటనకు నైతిక బాధ్యత వహించి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ,



ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద విద్యార్థుల నిరసనకు మద్దతుగా చేగుంటలో కాంగ్రెస్ పార్టీ భారీ ఆందోళన చేపట్టింది. లోక్ సభ ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ గారి అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ చేగుంట గాంధీ చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తూ ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వడ్ల నవీన్ కుమార్ మాట్లాడుతూ, 24 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడడం ప్రజాస్వామ్యానికి విద్డూరం. నీట్ ప్రశ్న పత్రం లీకేజీకి బాధ్యత వహించి విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, విద్యార్థులపై లాఠీచార్జ్ చేయించిన నైతిక బాధ్యతతో హోం శాఖ మంత్రి అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలి అని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ రైతులు, యువత, విద్యార్థుల సమస్యలపై పోరాడుతున్నారనే అక్కసుతో బీజేపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగుతోందని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాసాయిపేట శ్రీనివాస్ చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, ఉపసర్పంచ్ రఫీలి, ఎఎంసి డైరెక్టర్లు మొజామిల్, స్టాలిన్ నర్సింలు, వివిధ గ్రామాల సర్పంచ్ కర్రే శంకరయ్య, ఉపసర్పంచ్‌లు చౌదరి శ్రీనివాస్, బొల్ల ప్రశాంత్ మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీలు కోండి శ్రీనివాస్, కాశబోయిన మహేష్ , మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు కౌంశెట్టి సతీష్, నలీల్ గౌడ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్, ఉపాధ్యక్షులు మద్దూరి రాజు గ్రామ కాంగ్రెస్ నాయకులు రాకేష్, బాబుకార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వర్షాభావంపై అప్రమత్తంగా ఉండాలి: మండల స్పెషల్ ఆఫీసర్ లింగస్వామి.

**- గాజులపల్లి గ్రామసభలో అధికారులు సూచనలు.**



**దౌల్తాబాద్, జూలై 22**
ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో సంభవించే వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులు సూచించారు. దౌల్తాబాద్ మండలం గాజులపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ పంజా స్వామి, స్పెషలాఫీసర్ లింగస్వామి అధ్యక్షతన బుధవారం నిర్వహించిన గ్రామసభలో ఈ అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నీటి వనరుల సంరక్షణ, వర్షపు నీటి నిల్వ, తక్కువ నీటితో సాగయ్యే పంటల ఎంపిక, వ్యవసాయంలో శాస్త్రీయ విధానాల అనుసరణపై రైతులకు అధికారులు అవగాహన కల్పించారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అఫ్జలొద్దిన్, ఉప సర్పంచ్ ప్రేమ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి నర్సింలు ,వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్, వీవో లీడర్, టీఏ, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# చేగుంట నుండి బోనాలకు కండ్ల నిండా దుమ్ముతోనే ప్రయాణం

**మట్టి మాఫియాకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన జీవక ఇండస్ట్రీస్ రెవెన్యూ, ఆర్‌డబీ అధికారులకు కనిపించని దుస్థితి**



**చేగుంట జూలై 22 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండలంలోని జీవక ఇండస్ట్రీస్ కంపెనీ వల్ల స్థానిక ప్రజలు, వాహనదారులు నరకం చూస్తున్నారు. కంపెనీకి అక్రమంగా మట్టి తరలిస్తున్న భారీ వాహనాలతో చేగుంట–బోనాల రోడ్డు మొత్తం మట్టితో



నిండిపోయింది. దారిపొడవునా దుమ్ము, ధూళి లేచి వాహనదారులు కండ్ల నిండా దుమ్ముతోనే ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది. వర్షాకాలం కావడంతో ఆ మట్టి అంతా బురదమయంగా మారి రోడ్డు పూర్తిగా పగిలిపోయింది. రెవెన్యూ అధికారులు, ఆర్‌డబీ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల మేలు కోరాల్సిన ప్రభుత్వాలు కంపెనీలకు తొత్తులుగా మారితే జనాల గోడు వినే నాథుడు ఇంకెవరు? అని వాహనదారులు వాపోతున్నారు. ఈ సమస్యపై పలుమార్లు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినా చెవికెక్కించుకోని వైనం. గతంలో ఈ రోడ్డుపై పదుల సంఖ్యలో ప్రాణాలు గాల్లో కలిసినా యాజమాన్యానికి, ప్రభుత్వానికి చీమ కుట్టినట్లైనా లేదని స్థానికులు మండిపడుతున్నారు. "ప్రాణాలు పోతున్నా మాకేం పట్టింపు లేదు" అనేలా అధికారుల తీరు ఉందని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, రెవెన్యూ, ఆర్‌డబీ అధికారులు స్పందించి అక్రమ మట్టి రవాణాను ఆపి, రోడ్డును మరమ్మతులు చేయించాలని,లి లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సనాతన నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం ఘనంగా

**- సమాజ సేవే లక్ష్యంగా మరిన్ని సేవా కార్యక్రమాలు జ్యూట్ బ్యాగుల పంపిణీతో ప్లాస్టిక్ నిర్మూలనకు పిలుపు**



**హైదరాబాద్, జూలై 21** లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సనాతన నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు లయన్ ఏ.వి. రెడ్డి, కార్యదర్శి టీ.వి. నర్సింహారావు, కోశాధికారి జి.వి. రెడ్డిలు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారులుగా రిజన్ చైర్మన్ సంతోష్ కుమార్, లయన్ జి.వి. రమణారెడ్డి, లయన్ పుల్లారెడ్డితో పాటు క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లయన్ కోటిరెడ్డి మాట్లాడుతూ, "ఈ ఏడాది మరింత ఉత్సాహంతో సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజానికి ఉపయోగపడే విధంగా క్లబ్ సేవలను విస్తరించాలి. సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడమే మన ప్రధాన లక్ష్యం" అని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో సనాతన క్లబ్ ఆధ్వర్యంలో జ్యూట్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం సేవా భావం, పర్యావరణ పరిరక్షణ, సామాజిక బాధ్యతలను ప్రతిబింబిస్తూ విజయవంతంగా ముగిసింది

# అమీన్ పూర్ నూతన ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రవీణ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఐలాపుర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నర్సింగ్ రావు

**అమీన్ పూర్, జూలై 22:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
అమీన్ పూర్ పోలీసు స్టేషన్ నూతన ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రవీణ్ రెడ్డిని ఐలాపుర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నర్సింగ్ రావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఇన్స్పెక్టర్ ప్రవీణ్ రెడ్డికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నర్సింగ్ రావు ఇన్స్పెక్టర్‌తో మాట్లాడుతూ.. అమీన్పూర్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడానికి తమ వంతు పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. ఈ ప్రాంతంలో పెరుగుతున్న జనసాంద్రతకు అనుగుణంగా ప్రజల సమస్యలపై స్పందిస్తూ, నిరంతరం అప్రమత్తంగా ఉంటూ శాంతిభద్రతలను కాపాడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.





printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..